మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
శనివారం 19 అక్టోబరు 2024


## బడుగు బలహీన వర్గాలకు
# అన్నిరంగాలలో ప్రాధాన్యం

- ఎన్నికలలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేస్తున్నాం
- త్వరలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పిస్తుందాని.. ఇందులో భాగంగా బీసీ అభ్యర్థి అయిన నీలి శ్రీనివాసులును జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులుగా నియమించడం జరిగిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కృష్ణవేణి చౌక్ వద్ద నిర్వహించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గద్వాల జిల్లాలో రాబోవు కాలంలో విద్యార్థులకు అండగా ఉండి, నిరుద్యోగులందరికీ పోటీ పరీక్షలలో అన్ని రకాలుగా శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు అభివృద్ధి పరిచి రైతుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జూరాల, నెట్టెంపాడు, తుమ్మిళ్ల తదితర ప్రాజెక్టులను అభివృద్ధిపరిచి రైతులకు సాగునీరు అందించేం దుకు కృషి చేయడం జరుగుతుం దన్నారు. బడుగు బలహీన వర్గాల వారి ఉన్నతి కోసం ప్రభుత్వం ఉన్నత పదవులలో అవకా శాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగు తుందని, ఎన్నికలలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ.10 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించడం జరుగుతుందని, రాబోవు రోజులలో జిల్లాలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు కూడా అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా రుణమాఫీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలన్నీ చెల్లించడం జరుగుతుందని ఎవరైనా కళాశాలలు మూసి వేసే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత పాలకుల వల్ల అప్పుల రాష్ట్రంగా మారింది అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించు కుంటూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.

మిగతా 2లో



## నామినేటెడ్ పోస్టుల భర్తీలో
# ఎమ్మెల్యే యెన్నందే పైచేయి

- పాలమూరుకు దక్కిన రెండు కీలక పదవులు






**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్, ముడా చైర్మన్ వంటి రెండు కీలక పదవులు మహబూబ్‌నగర్‌కు దక్కేలా ఎమ్మెల్యే చక్రం తిప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలో దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎమ్మెల్యేల పరిధిలోని నామినేటెడ్ పోస్టులను వారే సునాయతసంగా భర్తి చేసుకుంటున్నారు. జిల్లాస్థాయి పదవుల విషయంలో మాత్రం ముగ్గురు ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. అయితే ఈ ముగ్గురిలో ఎమ్మెల్యే యెన్నందే పై చేయిగా మారింది. ఈ నియోజకవర్గానికి చెందిన మల్లు నర్సింహ్మారెడ్డిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నామినేటెడ్ పదవి ఇప్పించారు. అదేవిధంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్‌కు కూడా ముడా మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా నామినేటెడ్ చేయించారు. ఎమ్మెల్యే ఆశీస్సులతో వీరిద్దరు పదవి బాధ్యతలు స్వీకరించారు. ముడా చైర్మన్ విషయంలో జడ్చర్లకు చెందిన డా॥ మల్లురవి అనుచరుడైన అశోక్ గౌడ్ కూడా పోటీ పడినట్లు సమాచారం. అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు

మిగతా 2లో

## సరళసాగర్ జలాశయంలో
# ఉచిత చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనపురం మండలం శంకరంపేట వద్ద సరళసాగర్ ప్రాజెక్టులో తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లలను చెరువులోకి వదిలే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సంబంధిత అధికారులు, స్థానిక నాయకులతో కలిసి 400000ల చేప పిల్లలను వదిలిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు. మత్స్యకారులు అడగకుండానే ఉచిత చేపపిల్లలను పంపిణి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, మండల అధ్యక్షులు నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ విజయ్, రంగస్వామి, టీసి. నాగన్న, సత్యం, హనుమాన్ రావు, రాఘవేంద్ర, మహేందర్, బంగ్లా కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్

## -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణానికి చేరుకోగా సీఎం కప్ టార్చ్ ర్యాలీకి జిల్లా కలెక్టర్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతర%శీ% ర్యాలీ జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ వరకు కొనసాగింది ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్, ఎస్పి వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు జిల్లా అధికారులు సుమారు 600 మంది పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేయాలన్న సంకల్పంతో గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేయాలన్న లక్ష్యంతో ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామీణ యువతలో క్రీడాకారులను వెలికి తీసి వారికి ప్రోత్సాహం అందిస్తూ మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమే కాకుండా,మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల వారి ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. పల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు. ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు..క్రీడల్లో రాణించాలని అన్నారు..సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సీతారాం, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు సీనియర్ క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, పలు రకాల క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ కాపీ పంపిణీ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం మహిళలకు ఎల్పిజి సబ్సిడీ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ కాపీని మాజీ ఎంపీపీ రామనాథం అందించారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఇది మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని, అన్నారు.అలాగే ఉచిత బస్సును మహిళలందరూ వినియోగించుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ మండల కార్యదర్శి హరీష్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.ఆర్ శంకర్ లాల్య,లక్ష్మణ్, చంద్రు,సురేష్, మల్లయ్య, అనిల్, మహిళలు పాల్గొన్నారు.

## ఫ్రైడే కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో రాఘవ



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాచహళ్లి గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో రాఘవ డోర్ టు డోర్ విజిట్ చేసి వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు అదేవిధంగా ప్రాథమిక పాఠశాలను మరియు అంగన్వాడీ సెంటర్ ను కూడా సందర్శించి పిల్లలు సక్రమంగా హాజరయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నూతన్ ఫీల్డ్అసిస్టెంట్ వెంకటస్వామి అంగన్వాడీటీచర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ద్వారా రెండు లక్షల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో కూలీ పనిచేస్తూ కావలి చెన్నన్న గత జూన్ నెల ఆరవ తేదీన ఉపాధి హామీ పనుల్లో పనిచేస్తూ గుండెపోటుతో మరణించడం జరిగింది. ప్రభుత్వం తరఫున రెండు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రొసీడింగ్స్ను వారి కుమారుడు కావలి మొగిలన్నకు సరళాసాగర్ దగ్గర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మదనాపురం మార్కెట్ యార్డు చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్తో కలిసి అందచేయడం జరిగింది. మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగన్న మదనాపురం ఎంపీడీవో ప్రసన్న కుమారి, ఏపీవో బాలయ్య, %బూ% జ్యోతి, నర్సింగాపురం మాజీ సర్పంచ్ హనుమాన్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండన్న, ఉపాధి హామీ మేటీ నర్సింహా గౌడ్ పాల్గొన్నారు.

## ఈనెల 27న చలో నాగర్కర్నూల్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈనెల 27న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో నగర్ కర్నూల్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీస్ అధ్యక్షులు శ్రీశైలం అన్నారు. అచ్చంపేట మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల దివాకర్, బి.సమల్ల ఆనంద్ ఇమ్మడి నరహరి, ఇమ్మడి భర్తయ్య, ఇమ్మడి ప్రవీణ్, చిక్కుడు విజయ్, చిక్కుడు సైదులు, చింతల రామకృష్ణ ,చింతల వెంకటేష్, చింతల మల్లయ్య, తంబలి స్వామి దాస్ ,భయ్యా అఖిల్, రేణుక, అఖిల్, గుడిపల్లి జనార్ధన్, పంబలి దేవదానం, చిక్కుడు గోరటి, ధర్మయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మాత్స్య శాఖ అధికారిగా రెహమాన్



**నారాయణపేటటౌన్ మేజర్న్యూస్:** జిల్లా మాత్స్య శాఖ నూతన అధికారిగా రెహమాన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వారికి జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. మాత్స్య శాఖ అధికారిగా నాగర్కర్నూల్ జిల్లాకు చంద్రసాగర్ వెళ్ళగా నారాయణపేట జిల్లాకు రెహమాన్ రెగ్యులర్ డ్యూటీ కింద శుక్రవారం రోజు నుండి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఉన్నా డిఎఫ్ఓ వెంకయ్య వికారాబాద్ కి రెగ్యులర్ గా కొనసాగనున్నారు.

# పి.డి.ఎస్.యు 50 వసంతాల సభలను విజయవంతం చేయాలి

### - రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ - పాలిటెక్నిక్ కళాశాలలో పోస్టర్స్ ఆవిష్కరణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** శుక్రవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (%ూణూఖ%) వనపర్తి జిల్లా కార్యవర్గం పాలిటెక్నిక్ కళాశాలలో 50 వసంతంల పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 21న %ూ.ఖ% లో జరిగే 50 వసంతాల సభలు విజయవంతం చేయండని విడియేసు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా %ూణూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ పోస్టర్స్ ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (%ూణూఖ%) గత ఐదు దశాబ్దాలుగా శాస్త్రీయ విద్య సాధన లక్ష్యంగా విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నదన్నారు. ఈ పోరాటంలో జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కోల శంకర్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, సాంబయ్య వంటి విద్యార్థి నాయకులు వారి ప్రాణాలను ఈ ఉద్యమంలో వదులుకొని అమరులైనారని అన్నారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని మొత్తం కూడా కార్పొరేట్, ఎం.ఎన్.సిలకు అప్పజెప్పే పనిలో ఉందన్నారు. ఎన్.ఇ.పి-2020 పేరుతో విద్యారంగంలో మొత్తం అశాస్త్రీయ భావజాలన్ని ప్రవేశపెడు తుందన్నారు. విద్యారంగాన్ని కనీస నిధులు కూడా కేటాయించకుండా ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసే దిశగా ప్రయాణిస్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా విద్యారంగాన్ని పట్టించుకునే స్థితిలో లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు విసి లను నియమించకుండా యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నాలుగు ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చిందంటే ప్రైవేట్ విద్యాసంస్థల మీద ఉన్న ప్రేమ ప్రభుత్వ యూనివర్సిటీల మీద లేదన్నారు. ఈ క్రమంలో విద్యా కాషాయికరణ, ప్రైవేట్, కార్పొరేటికరణ లను వ్యతిరేకంగా, అందరికీ సమాన, నాణ్యమైన విద్యా కై ఉద్యమిస్తున్న %ూణూఖ% 50 వసంతంల సభలను విద్యార్థులు, పి డి ఎస్ యు పూర్వ విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము ఆంజనేయులు, సురేందర్, సునీల్ ,వెంకటేష్ ,గోపాల్ ,ప్రశాంత్, బాలరాజ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను వేధిస్తే కఠిన శిక్షలు : మహిళ సాధికారిత జెండర్ స్పెషలిస్టులు శ్రీవాణి, సలోమి



**అమరచింత, మేజర్ న్యూస్:** మహిళలను ఎవరైనా వేధించిన, లైంగిక దాడులు చేసిన వారికి కఠిన శిక్షలు తప్పవన్ని వనపర్తి జిల్లా మహిళా సాధికారిత జెండర్ స్పెషలిస్టులు శ్రీవాణి, సలోమీలు హెచ్చరించారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులకు, మహిళలకు మహిళా చట్టాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ ఆదేశాల మేరకు తహసిల్దారు, ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేశామని శ్రీ వాణి తెలిపారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ మెంబర్ల పేర్లు చార్టులలో రాసి ఫోన్ నెంబర్స్ ను కూడా అందుబాటులో ఉంచేటట్టు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో గాని, ప్రైవేటు సంస్థల్లో గాని, వృత్తి వ్యాపారాల్లో, ఉపాధి హామీలలో పనిచేస్తున్న మహిళలపై అసభ్యకరంగా, లైంగిక వేధింపులకు గురు చేస్తున్నట్టుగా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్లయితే తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీవాణి, సలోమి లు తెలిపారు. బిహెచ్ఈ డబ్ల్యు జిల్లా కమిటీ ల సహకారంతో మహిళలకు రక్షణ కల్పించేటట్లు ఏర్పాట్లు చేస్తామని అవగాహన కల్పించారు. మహిళల పట్ల సమస్యలను సృష్టించే వారు ఏ స్థాయి వ్యక్తులకైన ఉపేక్షించడం ఉండాదని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది వారు తెలిపారు. మండల కేంద్రంలో, గ్రామస్థాయిలో ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పించేటట్లు కృషి జరుగుతున్నదని తెలిపారు. మహిళలందరూ ఐసీసీ కమిటీలకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసలు, సీనియర్ అసిస్టెంట్ రెడ్యానాయక్, అంగన్వాడీ టీచర్స్ గోపాల్, చంద్రకళ, లక్ష్మమ్మ, వెంకటయ్య, నాగేంద్రం, రవి, సుజాత, ఉమాదేవి, సుచిత్ర, యాదయ్య, దేవన్న, శ్యామ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : మున్సిపల్ చైర్మన్ సత్యం




**కల్వకుర్తి మేజర్న్యూస్:** స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ సత్యం తెలిపారు. శుక్రవారం స్వామివివేకానంద సేవా బృందం, జిల్లా యువజన క్రీడల శాఖ ( మై భారత్) ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పై అవగాహన సదస్సుకార్యక్రమం స్థానిక కల్వకుర్తి సరస్వతి శిశుమందిర్లో నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా సత్యం హాజరై మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని, తడి, పొడి చెత్త పై అవగాహన కల్పించారు, కల్వకుర్తి పట్టణం స్వచ్ఛ్ భారత్లో కేంద్ర రాష్ట్ర పురస్కారాలు అందుకొని స్వచ్ఛతపైప్రజలను అవగాహన కల్పిస్తున్నామన్నారు, సేవ బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని యువత ప్రతి అదివారం స్వచ్ఛ్ భారత్ లో పాల్గొనాలని కోరారు, అనంతరం విద్యార్థులకు స్వచ్ఛ్ భారత్ కిట్స్ (డైరీ,టోపీలు,పెన్నులను) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ ఆంజనేయులు, పాఠశాల ప్రధానాచార్యులు రాజు, సేవా బృందం సభ్యులు హర్షిత్ ,చింటూ తదితరులు ఉన్నారు.

## హిందు దేవతల ధ్వంసానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి : హిందు సంఘాల డిమాండ్




**నారాయణపేటప్రతినిధి మేజర్ న్యూస్ :** భాగ్యనగర్ లోని హిందూ దేవాలయాల ధ్వంసం వెనక భారీ కుట్ర దాగి ఉన్నదనీ దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలనీ హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం హిందూ దేవాలయాలకు రక్షణ కల్పించాలని కోరుతూ నారాయణపేట సిఐకి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవాల సమితి అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా భాగ్యనగర్ లోని హిందూ దేవాలయాలను కొందరు దుండగులు ధ్వంసం చేస్తున్నారన్నారు. మత సామరస్యాన్నీ దెబ్బతీయడానికే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. సంతోష్ నగర్ రక్షపురంలోని అమ్మవారి దేవాలయాన్ని ఇద్దరు ఇతర మతస్థులకు అకారణంగా ధ్వంసం చేశారు. కానీ పోలీసులు ఆ దుండగులకు మతిస్థిమితం లేదని కేసును నిర్వీర్యం చేశారని అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్?లో దుర్గామాత విగ్రహం ధ్వంసం చేస్తే మతిస్థిమితం లేని వ్యక్తిని చూపిస్తున్నారని అన్నారు. సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం ధ్వంసం చేయడం చూస్తే భాగ్యనగర్లో పెద్ద కుట్ర దాగి ఉన్నదని వెంటనే నిఘా సంస్థలు ఆ కుట్ర వెనకాల ఏ శక్తి ఉన్నదో వెంటనే గుర్తించాలని డిమాండ్చేశారు.మతిస్థిమితం లేని వ్యక్తులు చేస్తున్నారని పోలీసులు చెబుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. అసలు నిందితులు ఎవరో పోలీసులు గుర్తించకపోవడం చూస్తే అనేక అనుమానాలకు దారితీస్తుందనిఅన్నారు. రాబోవు రోజుల్లో ఏమైనా జరిగితే రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు కన్నా జగదీష్, రాధాకృష్ణ, సురేఖ, సత్యనారాయణరెడ్డి,దెగుల్ మడి మల్లేష్, చంద్రశేఖర్ గౌడ్, లప్ప అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకోవడంలో మోడీకి సాటిలేరు -నందు నామాజీ



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇచ్చిన మాటనునిలబెట్టకోవడంలో ప్రధాని నరేంద్ర మోడీ కి ఎవరూ సాటిలేరని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తాజాగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు.అలాగే రైతుల సంక్షేమం కోసం గోధుమలు,పప్పు ధాన్యాలు మద్దతు ధర ను భారీగా పెంచారని అన్నారు.ఏడాదిలో మూడు విడతలుగా రైతులకు తప్పని సరిగా కిసాన్ సమ్మా న్ కింద ప్రతి రైతు ఖాతాలో 2 వేల రూపాయలు జమ చేస్తూ రైతు పెన్నిదిగా నిలిచారని అన్నారు.

## పెద్దగూడెం ప్రీమియం లీగ్ (పిపిఎల్ సీజన్ 6) విజేత రాయల్ హిట్టర్స్



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** వనపర్తి మండలం పెద్దగూడెం గ్రా మంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు వనపర్తి ఎమ్మెల్యే మేగారెడ్డి బహుమతులు స్పాన్సర్ చేశారు.మొదటి బహుమతి గెలుపొందిన విజేత రాయల్ హిట్టర్స్‌కు 15000/- రెండో బహుమతి విజేత ఒరిజినల్ గ్యాంగ్ స్టర్స్‌కు మరియు 10000/- మూడవ బహుమతి విజేత స్మేషర్స్ లెవెన్ 6000/- నాలుగవ బహుమతి ఇందిరమ్మ కాలనీ టీం 4000/- బహుమతులు అందుకున్నారు. గ్రామ మాజీ ఎంపిటిసి కురుమూర్తి మాజీ సర్పంచ్ కొండన్న పంచాయతీ సెక్రటరీ మల్లికార్జున్ సీనియర్ నాయకులు కొత్త కాపు శేఖర్ రెడ్డి, గోకం వెంకటయ్య, రొయ్యల శివన్న, కొత్త కాపు విష్ణువర్ధన్ రెడ్డి, పుట్ట రాములు, ఈదుల బుచ్చిబాబు, రొయ్యల రమేష్, ఉండే కోటి కృష్ణయ్య, దత్తాత్రేయులు, కొత్త కాపు భాస్కర్ రెడ్డి, ఏంకే శివకుమార్, సయ్యద్ ఖాసిం, పసుపుల నవీన్, తొక బాలకృష్ణ, గుండాల రాఘవేంద్ర, గుండాల మల్లేష్, క్రీడాకారులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్రాబాద్ స్వేరోస్ అధ్యక్షునిగా ఎం మల్లికార్జున్



**అమ్రాబాద్, మేజర్ న్యూస్:** నాగర్‌క ర్నూల్ జిల్లా అమ్రా బాద్ మండలంలో స్వేరోస్ మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ జ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించడానికి స్వేరోస్ నెట్వర్క్ ముందంజలో ఉంటుందని తెలియజేశారు, రానున్న రోజులలో జిల్లా వ్యాప్తంగా స్వేరోస్ నెట్వర్క్ బలోపేతం చేయడానికి గ్రామాలలో కమిటీలను పునర్నిర్మాణం చేస్తామని తెలియజేశారు. అనంతరం అమ్రాబాద్ మండల అధ్యక్షులుగా బి మల్లికార్జున్, ఉపాధ్యక్షులుగా ఏ భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కే అమరేందర్, జాయింట్ సెక్రటరీగా ఏ ప్రశాంత్, బి భాస్కర్, కోశాధికారిగా ఎం చంద్రయ్య, ప్రతినిధిగా బి సందీప్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు టి మల్లేష్, వెంకటేష్, ఫరుద్దీన్,కిరణ్,మల్లేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
### తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి



**లింగాల,మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల సమ స్యలను సత్వరమే పరిష్కరించాలని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శు క్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) లింగాల మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టగా ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 వేల పిఎస్ హెచ్‌ఎం పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేస్తామని చెప్పిం దన్నారు గుర్తుచేశారు. బిఈడి అర్హత గల ఎస్జిటిల కు ప్రమోషన్ ఇవ్వాలని, సిపిఎస్ ను రద్దు పరచి పాత పెన్షన్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డిఎలను విడుదల చేయాలని, పిఆర్సి గడువు ముగిసినందు వల్ల వెంటనే పి ఆర్ సి ని అమలు చేయాలని అన్నారు. కస్తూరిబా విద్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు టైం స్కేల్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, మండల అధ్యక్షులు సతీష్ కుమార్ నాయకులు , పుట్ట శ్రీనివాస్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు
### - క్రీడలు చదువులో అంతర్భాగం : యంఈవో బషీర్ అహ్మద్





**లింగాల, మేజర్ న్యూస్:** క్రీడలు చదువులో అంతర్భాగమని విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని ప్రణాళిక అబద్ధంగా చదువుకుంటూ క్రీడలలో కూడా రాణించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్,జిల్లా యస్జియఫ్ కార్యదర్శి పాండు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంబటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి అండర్ 17 వాలీబాల్ బాలబాలికల క్రీడోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ క్రీడలను పర్యవేక్షించడానికి వచ్చిన ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి పాండు ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి చదువుతోపాటు క్రీడలను సమదృష్టిలో చూడాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా నైపుణ్యత దాగి వున్న క్రీడాకారులకు జాతీయస్థాయిలోకి తీసుకొని రావడానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ క్రీడల్లో జిల్లాలోని నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన 150 మంది బాల బాలికలు తమ క్రీడా ప్రదర్శనను ప్రదర్శించారు. వాలీబాల్ పోటీలలో ఉత్సాహంగా, ఉల్లాసంగా క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఆటల పోటీలలో బాల బాలికలు పాల్గొనడంతో మైదానంలో కోలాహలం కనిపించింది. బాల బాలికలు విభాగాలలో నిర్వహించిన ఈ పోటీల్లో నైపుణ్యం సాధించిన క్రీడాకారులకు నేడు అడ్డాకుల మండలం వేములలో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు యస్ జియఫ్ జిల్లా కార్యదర్శి పాండు తెలిపారు. బాలురు విభాగంలో అచ్చంపేట డివిజన్ ప్రథమ బహుమతి, కొల్లాపూర్ డివిజన్ ద్వితీయ బహుమతి. బాలికలు విభాగంలో కల్వకుర్తి డివిజన్ ప్రథమ బహుమతి, అచ్చంపేట డివిజన్ ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యం జ్యోతి రాణి, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు స్వరూప, నాగేశ్వర్, బాలసుబ్రమణ్యం, మల్లయ్య, శ్రీనివాసులు, నరేందర్, వెంకటేశు, పురం చంద్, ప్రకాష్, యాదయ్య, రమేష్, శంకర్, సూర్యనారాయణ, శ్రీధర్, కుమారస్వామి, ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో బాలికల వసతి గృహమును ఏర్పాటు చేయండి : మంత్రికి వినతి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలో బాలికలు వందల సంఖ్యలో చదువుకుంటున్నారని వారికి వారి వారి గ్రామాల నుండి రాకపోకలకు సరైన రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పైగా నిరుపేద గ్రామీణ ప్రజలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో తప్పకుండా బాలికల వసతిగృహమును తప్పకుండా ఐజ మండల కేంద్రంలో ఏర్పాటు చేయించాలని కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐజ మండల కేంద్రంలో రెండు ప్రైవేటు బిఈడి కళాశాలలు, రెండు ప్రైవేటు డిగ్రీ కళాశాలలు , రెండు ప్రైవేటు ఐటిఐ కళాశాలలు, ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల , మూడు ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఇలా చాలా విద్యా సంస్థలు ఉన్నాయని ఈ అన్ని కళాశాలలో సుమారు 2000 మంది విద్యార్థినిలు ఐజ పట్టణానికి విద్య అభ్యసించడానికి వస్తున్నారని చాలామంది విద్యార్థులు వివిధ కోర్సులలో ఉన్నత విద్యను అభ్యసించడం కోసం దూర ప్రాంతాల నుంచి ఐజ పట్టణమునకు రావడం అదేవిధంగా డిగ్రీ బీఈడీ కోర్సుల్లో ఆన్లైన్ కౌన్సిలింగ్ లో సీట్లు పొంది కన్వీనర్ కోటాలో కళాశాలలో ప్రవేశం పొందిన తర్వాత కళాశాలలకు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున మంత్రి ఇట్టి మండలం పైన దృష్టి పెట్టి ఐజ మండలంలో బాలికల వసతి గృహములు ఏర్పాటు చేయించే చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఉన్నత విద్యాధికారుల దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి హాస్టల్ ఏర్పాట్లు చేయిస్తామని అన్నారు.

## పి.డి.ఎస్.యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో పిడిఎస్ యు నాయకులు అయిజ ఆరోరా ప్రవేట్ జూనియర్ కళాశాల ముందు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. హైదరాబాద్ లో అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో జరుగు పిడిఎస్ యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను విద్యార్థిలోకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో 50 వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. పిడిఎస్‌యుజిల్లా అధ్యక్షులు హాలింపాషా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 78 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో పేదలకు ఉచిత నాణ్యమైన కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 50 ఏళ్ల నుండి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపన ధ్యేయంగా పిడిఎస్ యు గా ఉద్యమిస్తుంది అటువంటి విద్యాసంస్థను మనం సపోర్ట్ చేసే విధంగా హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో నూతన ఉత్తేజంతో భవిష్యత్ విద్యారంగ సమస్యల పరిష్కారానికిపెద్ద ఎత్తున సంఘటితంగా విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామని అన్నారు. శేఖర్, అభిస్, నౌమన్, అజయ్, ఉదయ్, రియాజ్, కార్తీక్, యుగేందర్, నితీష్, రవి,వర్ధన్ ఉన్నారు.

## డ్రై డే ను పగడ్బందీగా చేయాలి : పురపాలక కమిషనర్ నూరూల్ నజీబ్



**అమరచింత, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రతల్లో భాగంగా శు క్రవారం అమరచింత మున్సిపాలిటీలోని ఎనిమిదవ వార్డుల డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి శుక్రవారం నాడు జరిగే డ్రైడేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి నూరుల్ నజీబ్ ఆదేశించారు. అమరచింత పట్టణంలోని అన్ని వార్డులలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సిబ్బందికి కమిషనర్ అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కున్నట్లయితే వాతావరణ కాలుష్యంను నివారించేందుకు దోహదపడుతుందని తెలిపారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి నూరుల్ నజీబ్ ఆదేశించారు. కార్యక్రమంలో పురపాలక చైర్పర్సన్ వి మంగమ్మ, మేనేజర్ యూసుఫ్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## అగ్రికల్చర్ ఏఈవోల బాధలు ప్రభుత్వానికి పట్టవా!

- ఏఈవోల 49 రకాల పనులు మంత్రి పొంగులేటి చేయగలరా?
- ప్రజా పాలనలో జీతాలు కూడా ఇవ్వలేరా?
- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో అగ్రికల్చర్ ఏఈవో (వ్యవసాయ విస్తరణ అధికారులు)ల సమస్యలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష ఉన్నదని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ప్రశ్నించారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్నినెలలుగా వ్యవసాయ విస్తరణ అధికారులుతమ ఇబ్బందులపై ప్రభుత్వానికి విన్నవిస్తుంటే కనీసం సొంత శాఖ మంత్రి పొంగులేటికి సోయి లేదన్నారు. వ్యవసాయ శాఖలో ముఖ్య పాత్ర పోషిస్తూ,చాలి చాలని జీతాలతో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తున్న ఏఈవోలకు మీ ప్రజాపాలనలో కనీసం జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి రావడం దారుణమన్నారు. ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన అంటూ నిత్యం ప్రజల్ని వంచిస్తున్న ప్రభుత్వం వ్యవసాయ ఉద్యోగులకు జీతాలు ఎందుకివ్వలేదో చెప్పాలన్నారు. తక్షణమే ఏఈవో లకు ట్రావెల్ అలవెన్సు అమలు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## అధిక సంఖ్యలో మరికల్ మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు

### : జిల్లా అధికార ప్రతినిధి నర్సంన్ గౌడ్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం మాధవరం గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదుకార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధికార ప్రతినిధి నర్సంన్ గౌడు హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రతి గ్రామాలలో అధిక సంఖ్యలో ప్రజలు అభిమానులు కార్యకర్తలు బిజెపి సభ్యత్వం నెంబర్ 8800002024 తో సభ్యతలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నమోదు చేసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ తరఫున కార్యకర్తలు పోటీ చేసి అధిక సంఖ్యలో విజయం సాధించటంతో పాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్. ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీరామ్. జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి మహేష్. సభ్యత్వ మండల కన్వీనర్ వేణుగోపాల్. మాజీ ఎంపిటిసి ఆంజనేయులు. పొలమోని రమేష్. కర్లీ నిఖిల్. కుర్మన్న.సాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పియులో బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో క్రీడాకారులను సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు ఎంపికలు చేశామని యూనివర్సిటీ పీడి డాక్టర్ వై .శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఎస్ఆర్ఎం యూనివర్శిటీ చెన్నైలో నిర్వహించే సౌత్ జోన్ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. జి. శ్రీనివాసులు హాసిని కాలేజ్ కొల్లాపూర్, బి. జగదీష్ ఎస్ సి ఎన్ ఎం కాలేజ్ నారాయణపేట, ఎం. బడే సాబ్ పాలమూరు యూనివర్సిటీ, జి .శివకృష్ణ విశ్వ వికాస్ నారాయణపేట, ఎం. రాకేష్ పాలమూరు యూనివర్సిటీ క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంవీఎస్ డిగ్రీ కళాశాల పిడి డాక్టర్ కె. సత్య భాస్కర్ రెడ్డి, పిడి డాక్టర్ వెంకటరెడ్డి, శారద, నరేష్, మన్నెంలు పాల్గొన్నారు .ఈనెల19న తైక్వాండో ,21న కబడ్డీ స్త్రీ, పురుషుల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

# అక్రమ భూదందా పై బి.జె.పి ఆధ్వర్యంలో ధర్నా

- రెయిన్బో వెంచర్ నిర్వాహకుల భూదందా - రీ మార్కెట్ కొరకు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు
- ప్లాట్లు కొన్న అమాయకుల్ని ఎంతో కొంత ఇచ్చి భయపెట్టి పంపించడం







**మిడ్జిల్ మేజర్ న్యూస్** :మిడ్జిల్ మండల కేంద్రంలో అక్రమ భూదందా పైన మిడ్జిల్ తాసిల్దార్ కార్యాలయం ముందు బి. జె.పి ఆధ్వర్యంలో ధర్నాచేస్తూ బి జె పి జిల్లా నాయకులు యన్. రాజేశ్వర్ మాట్లాడుతూ మిడ్జిల్ గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్ 218 నుండి 222 లో ఉన్న రెయిన్బో వెంచర్ నిర్వాహకుల 2007 లో హైదరబాద్ నగరానికి చెందిన వారికి నాలా పర్మిషన్ లేకుండా జీపీ ప్లాట్లు అమ్మారు. తిరిగి వారు ఇప్పటి వరకు వారికి పొజిషన్ చూపించ కుండా వారందరికీ తు తు మాత్రంగా నచ్చ జెప్పి ఇప్పటి వరకు కాలం గడుపుతూ వచ్చి,వారికి తెలియకుండా కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు వ్యవసాయ భూమి ఉన్న వాళ్లకు అందరికీ కొత్త పాసుబుక్ లు ఇవ్వడం జరిగింది. అదే ఆసరాగా తీసుకొని భూదందా చేయటనికి అమాయకులను చూసి, అధికారుల అండదండలతో బ్రోకరిజం చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు మిడ్జిల్ గ్రామంలో భూముల రిజిస్ట్రేషన్ లో అక్రమాలు చోటు చేసుకున్నాయి.మిడ్జిల్ గ్రామ శివారులో గల 218 నుండి 222 సర్వేనెంబర్లలో నిబంధనలకు విరుద్ధంగా ఇటీవల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు బయటపడకుండా ఉంచడం అనుమానాలకు తావిస్తుంది. గతంలో ప్లాట్లుగా చేసి అమ్మిన లేఅవుట్ నిర్వాహకులు. అప్పుడు జిపి ప్లాట్లు ఎటువంటి నాలా పర్మిషన్ లేకుండా ప్లాట్లు అమ్మడం జరిగింది. పర్మిషన్ లేనందున కేసీఆర్ ప్రభుత్వంలో పాస్బుక్ రావడంతో విషయం గొప్యంగా ఉంచి మళ్లీ భూదందా చేయడం ఇతరులకు భూమి అమ్మి రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. పలువురు పట్టాదారులు మిడ్జిల్లో 2007 కొందరు సర్వే నెంబర్లలో సుమారు 31 ఎకరాలు కొనుగోలు చేశారు వీటిలో జిపి లేఅవుట్ చేసి సుమారు 600 ప్లాట్లు ఏర్పాటు చేశారు 100 నుండి 300, 600 గజాల వరకు ప్లాట్లుగా మార్చి విక్రయించారు 2007లో స్థానిక గ్రామపంచాయతీ నుంచి లేఔట్ కు అనుమతులు వచ్చాయి. ఈ ప్లాట్ లకు కల్వకుర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేశారు గత ప్రభుత్వం ధరణి తీసుకురాగా వ్యవసాయ భూములను తాసిల్దారులు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ప్లాట్లను సబ్ రిజిస్టార్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఈ సర్వే నంబర్లలో ప్లాట్లను వ్యవసాయ భూములుగా చూపించి ఇటీవలే వేరే వారికి రిజిస్టర్ చేశారు ఈ వ్యవహారం పెద్ద ఎత్తున నడిచినట్లు దీని వెనక ఎవరు ఉన్న స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పందించి బాలనగర్, రాజాపూర్ మండలాల్లో ఇటువంటి భూకబ్జాలను బయటపెట్టి వారిని సస్పెండ్ చేయడం జరిగింది. ప్లాట్లు కొన్న వారికి, రైతులకు న్యాయం చేయడం జరిగింది. అలాగే మిడ్జిల్ మండలంలో కూడా ఇటువంటి భూకబ్జాలు చేయకుండా వీటిని సహకరించిన వారిని సస్పెండ్ చేయగలరని బిజెపి మండలి శాఖ తహసీలదర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు ఎన్ రాజేశ్వర్, బిజెవైయమ్ పల్లె తిరుపతి, బిజెపి మండల అధ్యక్షులు లాలు ముదిరాజ్, జంగయ్య అరవింద్, రాములు, శేఖర్, తోట రమేష్ చంద్రశేఖర్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పియు ఉపకులపతిగా ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాస్ నియామకం



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతిగా జి ఎన్ శ్రీనివాస్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది .ఈరోజు పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరిస్తారని పి యు అధికార సిబ్బంది శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.శ్రీనివాస్ ప్రస్తుతం జేఎన్టీయూ హైదరాబాదులో సీనియర్ ప్రొఫెసర్ ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్ ఇంజినీర్ గా కొనసాగుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సిరిసిల్ల, కొత్తపల్లి గ్రామం ఈయన నివాసము. ఎంటెక్ బిటెక్, పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియామకమయ్యారు. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జేఎన్టీయూ అనంతపురంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా సేవలందించారు. మంచి పరిపాలనదక్షులు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాదిపతిగా, ప్రిన్సిపాల్ గా,వైస్ ప్రిన్సిపాల్ గా, వివిధ అఫీలేటెడ్ కాలేజీ లకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబెర్ గా, మాలవీయా టీచర్స్ సెంటర్ కు డైరెక్టర్ గా ఉన్నారు. బీసీ - యాదవ కమ్యూనిటీకి చెందినవారు.ఈయన తల్లీ దండ్రులు వ్యవసాయం చేసేవాళ్ళు. మలి దశ తెలంగాణ ఉద్యమం లో జేఎన్టీయూహెచ్ లో క్రియాశీలకంగా పని చేశారు. టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు గా, తెలంగాణ ఏర్పాటు కోసం ఏర్పడ్డ శ్రీ కృష్ణ కమిటీ కి ఉద్యగుల సమస్యలపై, యూనివర్సిటీ ల స్థితిగతులపై వినతిపత్రం ఇచ్చారు.

## విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి

### - జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నేడు నారాయణపేట జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు సెలక్షన్లు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని ఎస్‌జిఎఫ్ సెక్రటరీ నర్సిములు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మన రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్వయాన క్రీడాకారుడు కావటం వలన ఆయన క్రీడల పై ప్రత్యేక దృష్టిని సారించారని కావున ఉపాధ్యాయులు విద్యార్థులను ఆటలలో ఆడించడానికి ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పీడీలు రత్నయ్య,బాలరాజ్ గౌడ్, వెంకటేష్ ,రామకృష్ణ రెడ్డి,శ్రీధర్,రాజశేఖర్, సాయినాథ్,అనంత సేన,ఆంజనేయులు, నర్సింహారెడ్డి, మౌలాలి, రాజేశ్వరి,పారిజాత మరియు పిఈటీ లు పాల్గొన్నారు. ఈ పోటీలలో నారాయణపేట జిల్లా అండర్ 17 వాలీబాల్ పోటీలు నిర్వహించి అనంతరం అండర్ 17 నారాయణపేట జిల్లా వాలీబాల్ బాల బాలికల టీంను ఎంపిక చేయడం జరిగింది వీరు రేపు మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం వేములలో జరిగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని అక్కడ జరిగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టీం సెలక్షన్ జరుగుతుందని విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ఆట ప్రదర్శన కనబరిచి నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ నర్సిములు కోరారు.

## చాకల్‌వానిపల్లిలో 500 రూపాయల సిలిండర్ బాండ్ల పంపిణి



**దామరగిద్ధ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమం లో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా కేవలం 500 కె సిలిండర్ కు సంబందించిన బాండ్లను గ్రామ పంచాయతీ కార్యదర్శి రమీజా భేగం శుక్రవారం లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం లో లిస్ట్ లో పేరు రాని వారు మండల కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య వెలుదండ నిత్యానందరావు



**పాలమూరు మేజర్‌న్యూస్:** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ప్రముఖ పరిశోధకులు, రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు నియామకం పట్ల పాలమూరు సాహితి అధ్యక్షులు డా. భీంపల్లి శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వివిధ హోదాల్లో పనిచేసిన నిత్యానందరావు తెలుగు సాహిత్య పరిశోధకులుగా, రచయితగా విశేష కృషి చేశారని కొనియాడారు. నిత్యానందరావు ఉమ్మడి పాలమూరు జిల్లా బిజినేపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన వారన్నారు.

## పేరపళ్ళ ఉప విద్యుత్ కేంద్రంలో విద్యుత్ అంతరాయం

**నారాయణపేట మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని పేరపళ్ళ ఉప విద్యుత్ కేంద్రం లో నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 33/11 కె.వి . మరమ్మత్తు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కావున ఈ 33/11 కె.వి. పేరపళ్ళ ఉప విద్యుత్ కేంద్రం పరిధిలోని పేరపళ్ళ , శ్యాసన్ పల్లి , మీది తాండా లకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సాయినాథ్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ రంగం రైతులు, గృహ వియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకముగా కలిసిన డిఎఫ్ఓ



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా నుండి నారాయణపేట జిల్లా మత్స్యశాఖ అధికారిగా శుక్రవారం బాధ్యతలు తీసుకున్న సయ్యద్ అతికుర్ రెహమాన్ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ను మర్యాదపూర్వకముగా కలిసి పూల మొక్క అందజేసి ధన్యవాదములు తెలిపా రు. జిల్లాలో మత్స్యసంపద పెంచి మత్స్యకారుల కు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

## అనుమానాస్పదంగా మృతి చెందిన యువకుడు



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో ఎరుకలి బాలపీరు లక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం. మృతుడు బాలచందర్ కు ఒక అక్క ఒక చెల్లెలు ఉన్నది. మృతుడు బాలచందర్ వయస్సు 20 సంవత్సరాల. తండ్రి చనిపోవడం తో చదువు మధ్యలోనే ఆపేసి కులవృత్తిని నమ్ముకొని పందుల మేపుకుంటూ, చిన్న పని, పెద్ద పని చేసుకుంటూ తల్లికి అక్క చెల్లెళ్లకు కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటూ కుటుంబాన్ని పోషణ చుసుకుంటూ జీవనోపాధి కొనసాగించేవాడు. రెండు రోజుల నుంచి అమ్మాయి పల్లి గ్రామంలో మృతుడు ఎరుకలి బాలచందర్ కనిపించకపోవడంతో తల్లి అక్క చెల్లెలు సమీప బంధువులను, మరియు వివిధ గ్రామాలను తెలిసిన వారిని అడగడం మరియు వెతకడం ప్రారంభించారు. కానీ ఎలాంటి ఫలితం కనబడలేదు ఫోను స్విచ్ ఆఫ్ చేయడం జరిగింది. అమ్మాయి పల్లి నుండి వీపనగండ్లకు వెళ్లే రహదారి వెంబడి ఉన్న చెట్ల పోదల దగ్గర బైకు వీపనగండ్లకు వెళ్లే వారికి కనిపించడంతో దగ్గరకు వెళ్లి చూడగా దుర్వాసనతో ఒక వ్యక్తి మోదుగ చెట్టుకు తాడుతో ఉరికీ వేలాడుతూ కనిపించడం జరిగింది. ఇటుగా వెళ్లేవారు అమ్మాయిపల్లి గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వగా అక్కడికి వెళ్లి చూస్తే మృతుడు ఎరుకలి బాలసుందర్ గా గుర్తించారు. వీపనగండ్ల పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించగానే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది అని వీపనగండ్ల పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

## మన తెలంగాణ విలేకరి తండ్రి సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్ఓ, తోటి విలేకరులు



**వంధనావ్రరం మేజర్ న్యూస్ :** వంధనావ్రరం మండలం దుప్పల్లి గ్రామం లో మన తెలంగాణ విలేకరి ప్రవీణ్ తండ్రి జయరాములు మొదటి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అబ్రహం లింకన్, విలేకరులు బాలరాజ్, సాయిలు యాదవ్, శ్రీనివాసరెడ్డి, రవీందర్ యాదవ్, శ్రీనివాసులు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ గుర్తుకు రావాలి : యస్.ఐ 2 ఆచారి



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పట్టణంలో ప్రజలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రజలకు పట్టణ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యస్.ఐ 2 ఆచారి మాట్లాడుతూ... సైబర్ నేరాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ గుర్తుకురావాలని సూచించారు. కొంత మంది సైబర్ నేరగాళ్లు ప్రజలకు వివిధ బ్యాంకుల లోగోలను వాట్సఅప్ చేస్తూ వివరాలు అడుగుతున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సెల్ ఫోన్ లో ఎలాంటి లింక్స్ వచ్చిన ఓపెన్ చేయరాదని, ఆన్లైన్ రుణాలను తీసుకురాదని ఆన్లైన్ రుణ యాప్ల ఉచ్చులో పడి మోసపోరాదని, పండుగల సమయంలో గిఫ్ట్ ప్యాక్ లు వచ్చాయని, లాటరీ వచ్చిందని కొంత డబ్బు పంపిస్తే మీకు రిటర్న్ అమౌంట్ పంపిస్తామని సైబర్ నేరగాళ్లు ఆశ చూపుతారని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే యువత మత్తు పదార్థాలు అయినా గంజాయి, డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, వాహనదారులు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదు, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్. సి బలరాం, పిసి నరేష్, హెచ్.జి శ్రీహరి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లప్ సతీష్‌ని మరణం తీరని లోటు : కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి





**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూర్ మండల కేంద్రంలో ఎందరో యువతకు ఆదర్శం నిలుస్తూ అపాదలో ఉన్నవారికి అప్పన్న హస్తం అందిస్తున్న నిత్యం యువతతో కలిసి ఉండి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేశారు అంతేకాదు సీఎం రేవంత్ రెడ్డి తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి శుక్రవారం ఉదయం 10 గంటలకు అకాల మరణం మద్దూరు మండలానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజిక వర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి అన్నారు ఈ విషయం తెలుసుకున్న అయన హైద్రాబాద్ నుండి మద్దూరు హుటాహుటిన చేరుకొని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు మృతుడి కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు సతీష్ మరణం మండల కేంద్రానికి తీరని లోటు గా మిగిలిపోయారనీ యువత లో అను నిత్యం కలిసి ఉండే మంచి యువ నాయకుడీ మృతి పార్టీకి తీరని.లోటు అని ఆయన అన్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితులుగా వెలిగిన సతీష్ కుటుంబం ఇప్పుడు ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి 2009 కొడంగల్ నియోజకవర్గానికి వచ్చి అసెంబ్లీ స్థానానికి పోటీ చేసినప్పటి నుండి, తెలుగుదేశం పార్టీలో ఉంటూ రేవంత్ రెడ్డి 2009 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత మద్దూరు మండల టిడిపి అధ్యక్షులుగా కొనసాగుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కొన్ని రోజులు సతిష్ తండ్రి కల్లప్ శివరాజ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీపీ ప్రస్తుత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వివిధ పార్టీ నాయకులు సతీష్ కుటుంబానికి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పదోన్నతి పొందిన విద్యుత్ అధికారి ఎస్సీ ప్రభాకర్ రావు

### - ఘనంగా సన్మానించిన బికేఎస్ రైతు సంఘం నాయకులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** పదోన్నతి పై విద్యుత్ అధికారి ఎస్సీ ప్రభాకర్ రావు ఎస్సీ ఈ చీఫ్ ఇంజనీర్ గా ప్రమోషన్ పదోన్నతి పొందిన సందర్భంగా భారతీయ కిసాన్ సంగ్ నారాయణపేట జిల్లా తరపున రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు శాసమూల బాలప్ప. పటేల్ రంగారెడ్డి. పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప. ఉపాధ్యక్షులు టంగు విశ్వనాథ్ రెడ్డి కార్యదర్శి ఆంజనేయులు యాదవ్. ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ సహకారదర్శి బాపనపల్లి రాము. తదితరులు శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బికేఎస్ నాయకులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి నారాయణపేట విద్యుత్ ఎస్సీ గా బాధ్యతలు వహించి నిరంతరంగా రైతులకు ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించిన అధికారిగా ప్రజల మన్నలు పొంది ఈ ప్రాంత విద్యుత్ సమస్యలకు దృష్టికి వచ్చిన వెంబడే సమస్యలు పరిష్కరించి న్యాయం చేసిన సందర్భంగా అన్ని అధికారుల మన్ననలు పొందిన ఒక మంచి అధికారి ఈ ప్రాంతం నుండి వెళ్లిపోవడం చాలా మనసుకు బాధించిన ఒక ఉన్నతమైన పదవి వచ్చినందుకు ఆనందంగా ఉన్నత పదవులు పొందినందుకు వీడ్కోలు పలకడం జరిగిందని అన్నారు.

## అటవీ అధికారులకు జింకను అప్పగింత : ఎస్సై కురుమయ్య




**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలంలోని జక్కన పల్లి శివారు ప్రాంతం వ్యవసాయ పొలంలోకి వచ్చిన జింకపై శుక్రవారం ఉదయం కుక్కలు దాడి చేశాయి. ఆ కుక్కల నుండి జింకను గ్రామస్థులు రక్షించి స్థానిక ఎస్సై కురుమయ్యకు తన కార్యాలయంలో అప్పగించారు. ఎస్సై కురుమయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి జక్కన పల్లి గ్రామ శివారులోని పొలంలో మేత కోసం వచ్చిన జింకపై గ్రామ సింహాలు (కుక్కలు)వెంబడించాయి. అక్కడే ఉన్న గ్రామస్తులు గమనించి కుక్కల బారినుంచి జింకను కాపాడి ఎస్సై అందజేయడం జరిగింది. అటవీ అధికారికి అప్పగించారు.ఎస్ఐ సహాయంతో ఫారెస్ట్ అధికారి మరికల్ అందజేశారు. తర్వాత అడవిలో వదిలేశారు. కుక్కల బెడద నుండి జింకను కాపాడిన గ్రామస్తులను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు.

# ఉమ్మడి జిల్లా స్థాయికి కరాటే సెలక్షన్స్ ఎంపిక



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోజిల్లా స్థాయి ఎస్. జి. ఎఫ్. స్కూల్ గేమ్ ఆఫ్ ఫెడరేషన్ కరాటే సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది.జిల్లా నలుమూలల నుంచి 100 మంది కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఇందులో అండర్ 14 ఇయర్స్, బాలికల విభాగంలో శ్రావణి, ప్రజ్ఞ శ్రీ ,శిరీష, ఉమశ్రీ ,ధరణి, అవని ,శృతి, శ్రీ చరణ్, కేదార్, కార్తీక్, శ్రీనాథ్, వంశీతేజ, సిద్ధార్థ ,హర్షవర్ధన్, నితిన్ ,విష్ణువర్ధన్, అదేవిధంగా అండర్ 17 ఇయర్స్ విద్యార్థులు కే అభిలాష్, వీరేంద్ర ,కార్తీక్, ముస్తఫా, రుక్సానా, శ్రావ్య, మాయ, వైశాలి, కీర్తి ,వీరందరూ కూడా నేడు జరగబోయే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి సెలక్షన్స్ కు వెళ్తారని డ్రైగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ ఇండియా చీఫ్ సలాంబిన్ ఉమర్ తెలిపారు ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ సయ్యద్ ఇస్మాయిల్ సి.అమ్రేష్, అంజన్ ప్రసాద్, ఎండి. సలీం, వెంకటేష్ ,నవీన్ కుమార్లు, పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండల పరిధిలోని మురహరి దొడ్డి గ్రామంలో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప , రాకేష్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సమీపంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రంల్లో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించాలన్ని తెలిపారు. పంటకు మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందన్నారు. కావున రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప,ఏపిఎం బస్వరాజ్, గ్రామ సంఘం అధ్యక్షురాలు పార్వతి, శంకరమ్మ, రాకేష్, బాలప్ప, ప్రతాప్, బాబు, రైతులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశాల కార్యక్రమాలలో పాల్గొన్న బీరం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శుక్రవారం శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లె గ్రామంలో పెద్ద నరసింహ మరియు చిన్న నరసింహ ఇద్దరి నూతన గృహాలకు శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి నూతన గృహప్రవేశ పూజలో పాల్గొని... పెద్ద నరసింహ, చిన్న నరసింహ ఆ భగవంతుని దయవల్ల అంతా మంచి జరగాలని వారు స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మాజీ డైరెక్టర్ రాజశేఖర్ , ఉప్పరి కృష్ణయ్య, వనం మల్లేష్, గొల్ల సాయిలు, రాముడు కంబాలాపూర్ లిరాజు , రాజు, రవి నాగసాని పల్లె గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చెరుకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

## - కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే. రాజన్న

**అమరచింత, మేజర్ న్యూస్:** చెరుకు పంటలను సాగు చేసే రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే. రాజన్న డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో చెరుకు రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కే. రాజన్న మాట్లాడుతూ కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు రైతులపై నిర్లక్ష్యం చేస్తూ చెరుకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదని ఆరోపించారు. రికవరీతో సంబంధం లేకుండా టన్ను చెరుకు కు కటింగు, ట్రాన్స్పోర్ట్, ఎద్దుల బండి ఖర్చులు పోను 3500 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.30, 40 ఎకరాల రైతుల్ని గ్రూపులుగా ఏర్పాటు చేసి టన్ను చెరుకు కటింగ్ ధర 560 రూపాయలు యాజమాన్య చర్చల్లో జరిగిన విధంగా చెల్లించాలని ఆయన కోరారు. చెరుకు పంటలకు వ్యాప్తి చెందే వేరు పురుగు నివారణకై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న విత్తన బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు. యాజమాన్యం బిల్లులను రైతులకు ఆలస్యంగా చెల్లించినట్లయితే 16% వడ్డీతో రైతుల ఖాతాలలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై శనివారం (నేడు) కొత్త కోట లోని ఆర్కే రెడ్డి దాబా లో ఉమ్మడి జిల్లా చెరుకు రైతుల సమస్యలపై జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చెరుకు రైతులందరూ సకాలంలో సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు వాసారెడ్డి, ఆత్మకూరు జోన్ కార్యదర్శి అరుణ్ కుమార్, ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, చంద్రసేనారెడ్డి, మహేంద్ర చారి, శ్రీనివాసులు, మోహన్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాలలో మానవ వనరుల కొరత పుస్తకాన్ని ఆవిష్కరించిన పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్

## - పుస్తక రచయిత డా వెంకట రాఘవేందర్ కు అభినందనలు తెలిపిన పియు అధికారులు, అధ్యాపకులు

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో అర్థం శాస్త్రం విభాగం లో పని చేస్తున్న సీనియర్ అధ్యాపకులు డా వెంకట రాఘవేందర్ రచించిన వలసలు మరియు గ్రామీణ ప్రాంతాలలో మానవ వనరుల కొరత అనే పుస్తకాన్ని యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర కిరణ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో వలసలు వెళ్లడం ద్వారా మానవ వనరుల కొరత ఏర్పడి, శ్రామిక కొరత ఏర్పడుతుందని, వ్యవసాయ చిన్న పరిశ్రమల ఉత్పాదకత కొరత ఏర్పడి ఉత్పత్తి కుంటుపడుతుందని, అలవాట్లు అభిరుచులు వృత్తులు మారిపోయి కొత్తవృత్తులలో వ్యక్తులు మారతారని చెడు అలవాట్లకు అధిక వ్యయం చేయడం జరుగుతుందని, చిన్నపిల్లలకు చదువు కోల్పోవడం శ్రామికుల గా మారే అవకాశం ఉందని,అలాంటి పరిస్థితులను అదిగమించి నైపుణ్యాలు పెంపొందించుకొని, గ్రామీణ ఆర్థిక పరిపుష్టిత కోసము ఈ పుస్తకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ముందుమాట ప్రొఫెసర్ రవీంద్ర రేనా, దర్బన్ యూనివర్సిటీ సౌత్ ఆఫ్రికా వారు రాయడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అంకం భాస్కర్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కిషోర్, విభాగాధిపతి డాక్టర్ జిమ్మి కాటన్, అధ్యాపకులు డాక్టర్ వేణు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ పర్వతాలు, డా శ్రీధర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,జ్ఞానేశ్వర్,డాక్టర్ సురేష్,డాక్టర్ రామరాజు, జానకి రాములు సూపరిండెంట్ రాము డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ పుష్పలత మరియు నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శంకర సముద్రంలో రిజర్వాయర్లో ఉచిత చేప పిల్లల పంపిణీ

**కొత్తకోట మేజర్ న్యూస్ :** తెలంగాణ మత్స్యకారుల అభివృద్ధిలో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ పురస్కరించుకొని కొత్తకోట మండల పరిధిలోని కానయపల్లి శంకర్ సముద్రం రిజర్వాయర్లలో దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయము అభివృద్ధితోపాటు దాని అనుబంధ రంగాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా మత్స్యకారుల కుటుంబాలో సిరులు కురవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో చెరువులు నిండి నిండుకుండల మారాయి అన్నారు. ఈ కార్యక్రమంలో దొరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయకులు మత్స్య శాఖ అధికారులు మండల గ్రామ మత్సకారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్య హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి: జి. ఉత్తరయ్య

**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామం దగ్గర గల చేయూత అనాధా శ్రమం లో వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అందుకు మీరూ కష్టపడి చదివి దేశానికి మంచి పేరును తీసుకురావాలని తెలియజేశారు. మీరు లక్ష్యం పెట్టుకొని ఆ లక్ష్య సాదనకొరకు కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలయజేశారు. విద్యా హక్కుచట్టం ను అందరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం శ్రీదేవి మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలకు చదువు తప్పని సరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కే. రేణుక, వై.శోభారాణి ప్రవీణ్ కుమార్ చేయూత ఆశ్రమం కొని విద్యార్థులు లోకదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### మేఘన్న అభయస్తం భరోసా మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నరసింగయపల్లి 4 వ వార్డుకు చెందిన చంద్రమ్మ శుక్రవారం మరణించడం జరిగింది స్థానిక ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వనపర్తి %మీూ% తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా 5000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు వెంకటస్వామి, వడ్డె రాజు, నక్క రాములు, వెంకట రాములు, నరేందర్, శివకుమార్, శంకర్, బొప్పల రాములు, నివాళులర్పించి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

### మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతి నిధి, మేజర్ న్యూస్ :** గాంధీనగర్ 19వ వార్డుకు చెందిన మిజాజ్ గురువారం రోజున మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ వనపర్తి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా 5000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ ఆర్థిక సాయం అందించిన వారిలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, తిరుపతి నాయక్ ,మహమూద్, యాదగిరి, నివాళులర్పించి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

### మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** 3 వ వార్డుకు చెందిన గుల్ల చిన్న మన్యం బుధవారం రోజున మరణించడం జరిగింది స్థానిక ఆర్‌బి రవి సాగర్ వనపర్తి ఎమ్మెల్యేకి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు ఆదిత్య నరేష్ సాగర్ ఈశ్వర్ గౌడ్ అందరూ కలిసి మరణించిన గుల్ల చిన్న మన్యం నివాళులర్పించి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

### మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతి నిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో 26 వ వార్డుకు చెందిన కంచ లోకేష్ ఈరోజు మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ జంపన్న యాదవ్, రాములు యాదవ్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా 5000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ,రమేష్ ,వెంకటేష్ నివాళులర్పించి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

### ఐజ మండల మాజీ ఎంఈఓ నరసింహకు వీడ్కోలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలో శు క్రవారం రోజు ఎంఈఓ నరసింహ్ కి ఐజ మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. గత ఏడు సంవత్సరాల నుండి వృత్తిపట్ల విధేయతతో ప్రేమతో నిర్విరామంగా సేవలు అందించినందుకు గాను ఐజ మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వారు ఆయన సేవలను కొనియాడుతూ వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేసి అనంతరం వారు మాట్లాడుతూ సార్ గత కొన్ని సంవత్సరాలుగా వారు నాలుగైదు మండలాలకు ఒక్కరే ఎంఈఓ గా ఇన్చార్జిగా ఉండి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి విధి నిర్వహణలో అశేషమైన సేవలు అందించారు అటువంటి సార్ కి మనం ఈరోజు సన్మానం చేయడం అనేది చాలా అదృష్టంగా భావిస్తున్నామని భవిష్యత్తును సార్ ఇంకా ఎన్నో అధిరోహాలను అధిరోహించాలని వారు కోరారు. అనంతరం ప్రస్తుత ఎంఈఓ ఐజ రాములు దయాల్ మాట్లాడుతూ ఒక మహోన్నతమైన వ్యక్తిని నా జీవితంలో నేను చూశానని అలాంటి వ్యక్తి స్థానంలో నేను ఈరోజు రావడం అదృష్టంగా భావిస్తున్నాని ఒకరే ఇన్చార్జి ఎంఈఓ గా ఇన్ని మండలాల నుండి చూసుకున్నారు అంటే అది నిజంగా అయినా గొప్పతనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజ మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు ఉన్నారు.

### విజేతలకు నగదు బహుమతి అందజేత



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ధరూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి సహకారంతో నగదు బహుమతుల ధాత సుదర్శన్ రెడ్డి నేతృత్వం లో గ్రామంలో సందెరాల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీల్లో గెలుపొందిన విజేతలకు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం రెడ్డి విజేతలకు నగదు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి 4500, రెండవ బహుమతి 3500, మూడవ బహుమతి 2500, నాల్గవ బహుమతి 1500 బహుమతులు అందజేశారు పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి 3000 రూపాయల నగదు బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పోటీలో పాల్గొన్న క్రీడాకారులు పాల్గొన్నారు.

### పర్యటనలో మంత్రికి వినతి పత్రం అందించిన వ్యవసాయ శాఖ అధికారులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ పర్యటన కు మరియు రవాణా శాఖ మంత్రులు పొన్న ప్రభాకర్ కు జోగులాంబ గద్వాల్ జిల్లా ఏఈవోలు డిసీఎస్ సాంకేతిక పంట నమోదు వచ్చే సమస్యలపై కార్యక్రమం చేపడితే అధికారులపై ఉండే ఒత్తిడిలను వివిధ అంశాలను వినతిపత్ర రూపంలో అందరూ కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి తక్షణమే సమస్యలను పరిష్కరించడమే కాకుండా రాష్ట్రంలో కొత్తగా వ్యవసాయ శాఖలోకి అధికారులను తీసుకునేందుకు కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారని శాఖ అధికారి లోక రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు లోకరాజు, సాయికుమార్, విజయ్, రవీందర్, వెంకటేష్, భరత్, సింహ, హసీనా, శిల్ప, శ్రావణి, చంద్రకళ లో ఉన్నారు.

### ప్రజలందరినీ సుభిక్షంగా ఉంచాలి
### కాశీ విశ్వనాథుని కి రఘువీర్ ప్రత్యేక పూజలు



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** దేశ ప్రజలందరినీ సుభిక్షంగా ఉంచాలని ఆ కాశీ విశ్వనాథుని కి ప్రత్యేక పూజలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ మాజీ సహాయ న్యాయవాది జి. రఘువీర్ యాదవ్ వేడుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి అయోధ్య, ప్రయాగ్రాజ్ కాశీ యాత్రలో భాగంగా శుక్రవారం కాశీ విశ్వనాథునిదర్శించుకున్నారు. అలాగే కాశీలోని కాల భైరవుడి నీ దర్శించుకున్నారు.

### భరోసా ద్వార మహిళల భద్రతకు భరోసా
### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో అత్యాచార బాధితులకు వైద్య, న్యాయ, సైకాలజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో నడుపుతున్న భరోసా కేంద్రము బాధితులు ఆర్థికంగా కూడా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఫోక్సో అత్యాచార కేసుల్లో ఉన్న ఎంతోమంది బాధితులకు అన్ని రకాలుగా భరోసా కేంద్రం అండగా నిలుస్తుంది అని అలాగే భరోసా సిబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి వారి సాంఘిక ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను భరోసా బాధిత సహాయ నిధి కింద 5 నుంచి పదివేల రూపాయల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగా ఒక గ్రామానికి చెందిన బాధితురాలికి వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని బాధితుల తక్షణ సహాయం నిధి కింద పీజీ కాలేజీ హాస్టల్ ఫీజు కట్టడానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ, రావుల గిరిధర్ ఇవ్వడం జరిగింది. ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతగా తమ కాళ్లపై తాము ఆర్థికంగా ఆర్థికంగా నిలబడగలిగి మహిళ సాధికారతలో భాగం కావాలని జిల్లా ఎస్పీ సూచించారు.

### మంత్రికి ఘన స్వాగతం



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన సందర్భంలో అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ఘన స్వాగతం పలికిన అల్లంపూర్ కాంగ్రెస్ శ్రేణులు. రవి వెంకటేష్ , లక్ష్మీనారాయణ రెడ్డి , శ్యాంసుందర్రావు , యాక్తాపురం ఆదాము , మద్దిలేటి , అంజి, రాంప్రసాద్, పరశురాముడు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష తోపాటు జరిమానా విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్ఐ తెలిపిన వివరాలు కల్వకుర్తి పట్టణానికి చెందిన మహమ్మద్ అశ్రప్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడగా కల్వకుర్తి కోర్టు న్యాయమూర్తి ముందు హాజరు పరచడం జరిగిందన్నారు, అశ్రప్ కు న్యాయమూర్తి రోజుల జైలు శిక్షతోపాటు 5వందల జరిమానా విధించినట్లు ఎస్సై వెల్లడించారు, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## పుడమి తల్లిని కాపాడే నాయకులు అవ్వుదం

## కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ ఫౌండర్ కే.లక్ష్మారెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవల్యూషన్ మరియు తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ బృందం ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 9వ తరగతి పిల్లలను ఇద్దరి చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్ గా ఎన్నుకొని కమిటీలు వేయడం జరిగింది. ఈ కమిటీలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పిల్లలు అందురు భాగస్వామ్యలు అయి భావి తరాలకు ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత పిల్లలపై ఉంది. పర్యావరణంలో భాగంగా భూమాతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిది అని మనం మట్టి, గాలి, నీరుకు నిత్యం సంబందం కలిగి ఉన్నామని . ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషద మొక్కల ఉపయోగం పై అవగాహణ కల్పించారు. ప్రతి పిల్లవానికి ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలను పిల్లలకు అవగాహన కల్పించి పుడమి నాయకులను తయారు చేశారు. ఈ కార్యక్రమంలొ యువక మండలి ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర,ముఖ్య అతిధి రాజేష్ మరియు పాఠశాల కరెస్పాండంట్ పూర్ణిమ వెకనెటేశ్వరా శర్మ, ప్రధానోపాధ్యాయులు వనిత , సీ జీ ఆర్ మెంటార్ టీచర్ రామాంజనేయులు , సీజీఆర్ ప్రోగ్రాం ఆఫీసిసర్ పాలడుగు నగేష్ ఉపాధ్యాయుల బృందం, సిజిఆర్ జిల్లా ఇంచార్జి కొత్తపల్లి రవి, లీడ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ న్యాయమూర్తికి ఆత్మీయ వీడుకోలు పలికిన న్యాయవాదులు

**ఆలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత సీనియర్ సివిల్ జడ్జి గా పదోన్నతిపై వనపర్తి కి బదిలీ అయ్యారు. ఈ సందర్భగా ఆమెకి అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సురేష్ కుమార్ అధ్యర్యంలో శుక్రవారం ఘనంగా వీడుకోలు సమావేశాన్ని ఏర్పాటు . బదిలీపై వెళుతున్న న్యాయమూర్తికి శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో న్యాయవాదులు గద్వాలనుండి వచ్చిన న్యాయమూర్తి ఉదయ్ నాయక్ ను కూడా సన్మానించారు. సమావేశంలో అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ పదోన్నతిలో బదిలీపై వెళుతున్న న్యాయ మూర్తి మూడు సంవత్సరాలు అలంపూర్లో విధులు నిర్వహించి ఎన్నో కేసులు పరిస్కరించారని ఆమె సేవలను కొనియాడారు. న్యాయమూర్తి మాట్లాడుతూ అలంపూర్లో విధులు నిర్వహిస్తున్నప్పుడే పదోన్నతి రావడం తన సర్వీసులో అలంపూర్ను మరిచిపోలేనని అన్నారు. అలంపూర్ ఇంచార్జ్ న్యాయమూర్తి ఉదయ్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులకు పదోన్నతులు , బదిలీలు సర్వ సాధారణమే అన్నారు కార్యక్రమంలో న్యాయవాదులు నారాయణ్ రెడ్డి , యూదుర్భాష , తిమ్మారెడ్డి , నాగరాజు యాదవ్ , శ్రీనివాసులు , ఆంజనేయులు , గజేంద్ర గౌడ్ , మాజీ ఏజీపీ నర్సింలు , ఏజీపీ మధు , వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు .

### పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

## ఇంచార్జీ పశు వైద్యాధికారి రాఘవేంద్ర గౌడ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు రైతులు తప్పక వేయించాలని ఇంచార్జీ పశు వైద్యాధికారి రాఘవేంద్ర గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మురహరి దొడ్డి లో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. అందులో ఆవులు, ఎద్దులు, గేదెలు సుమారు 150 పశు వులకు నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి పశు వైద్య అధికారి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వైరస్ వల్ల సంక్రమిస్తుందన్నారు. ఈవ్యాధి సోకిన పశువుల్లో నోరు నుంచి లాలాజలం కారడం, కాలిగిట్టల మధ్య పుండ్లు రావడంతో పాటు జ్వరంతో పశువులు నిరసించి పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. కావున రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది లింగప్ప, గోపాలమిత్ర హనుమంతరావు, రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాలు ఘనంగా నిర్వహణ..!!.

**- అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం**

**- పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో ఆన్లైన్ లో వ్యాసరచన పోటీల నిర్వహణ**

**-జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలియజేశారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని ఆన్లైన్ లో వెబ్ సైట్ లింక్ ద్వారా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా కేటగిరి-1 : స్టూడెంట్స్ కు ఇంటర్మీడియట్ వరకు (విచక్షణతో కూడిన మొబైల్ వాడకం) కేటగిరి-2 : డిగ్రీ అండ్ %ఖఎశీజవ% స్టూడెంట్స్ కు (తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర) అనే అంశాల మీద ఈ **https://forms.gle/iNv6Y5mSJjW8W1Uj%7** లింక్ ద్వారా విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది అన్నారు. ఆన్లైన్లో 25 అక్టోబర్ 2024 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సంపాదించాలని అన్నారు పోలీసులకు వ్యాసరచన పోటీలు: కేటగిరి-1 కానిస్టేబుల్ అధికారి నుండి ఏ.ఎస్.ఐ స్థాయి అధికారి వరకు.. ( సమాజంలో పోలీసు ప్రతిష్టను మెరుగుపరచడంలో నా పాత్ర) కేటగిరి-2 : ఎస్.ఐ స్థాయి అధికారి మరియు పై స్థాయి అధికారులకు (దృఢమైన శరీరంలో దృఢమైన మనసు) వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ వ్యాసరచన పోటీలను తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు. రక్తదాన శిబిర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహణ మరియు పోలీస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరికి వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళులు అర్పించడం జరుగుతుందని షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను కమీషనరేట్ లో బహుమతి ప్రధానం చేస్తూ, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఫోటోలు, వీడియోలు ఈనెల 20వ తేది లోపు మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లోగని లేదా పిఆర్ఓ, జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందించాలని దీని కోసం లింక్ https://forms.gle/bYgaoMWk7CLJyVn 58 చూడాలని , ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో, పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళా బృందం తో పాటల కార్యక్రమాలు నిర్వహించడం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు "పోలీస్ అమరవీరుల సంస్మరణ లో ఘనంగా నివాళు లు అర్పిస్తూ "స్మృతి పరేడ్", " పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలియజేశారు.

# ఆలయాలను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్





**ఆలంపూర్ మేజర్ న్యూస్:** శ్రీ జోగులాంబ అమ్మవారి మహిమతో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనకు శక్తి ప్రసాదించి, ప్రజల సమస్యలను పరిష్కరించి వారు సుఖసంతోషాలతో జీవించే విధంగా ప్రభుత్వానికి శక్తీ, సామర్థం ఇవ్వాలని ప్రార్థించినట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్బంగా విఘ్నేశ్వర అభిషేకం కూడా నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించి, సమస్యలను పరిష్కరించి, ప్రజలు సంతోషంగా ఉండేలా ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. దేవాలయం చరిత్రను కాపాడడంలో ఆర్కియాలజీ యొక్క పాత్రను గుర్తు చేస్తూ, గతంలో పార్లమెంటు సభ్యుడిగా ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ పైన కొంత అనుభవం ఉన్నందున, దేవాలయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఒక ప్రణాళికను సిద్ధం చేసి, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు. ఈ ఆలయానికి ఉన్న భక్తి, శక్తి , మహిమకు ప్రాముఖ్యత ఇవ్వడం ద్వారా ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు, అందరి సహకారంతో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి, జోగులాంబ అమ్మవారి సన్నిధిలో ఒక సత్రాన్ని నిర్మించేందుకు స్థలం సేకరించామని, త్వరలో శంఖు స్థాపన చేసి నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం అమ్మవారి హారతి అనంతరం భక్తులు సులభంగా తిరిగి వెళ్లేందుకు, అలంపూర్ చౌరస్తా వరకు ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. తదనంతరం పాపనాశనం దేవాలయం దర్శించి,ప్రార్థనలు చేశారు. అంతకు ముందు హరిత హెటల్లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు పుష్పగుచ్ఛం అందజేసి, మంత్రి గారికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఆర్డిఓ రామచందర్, బీసీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జాతిగా న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 డిస్ప్లే. బోర్డ్స స్టిక్కర్స్ విడుదల

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**- చైర్మన్ జిల్లా న్యాయశాఖ అధికార సంస్థ,**



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** న్యాయ సేవలు అందరికీ అందుబాటులోకి తేవాలని జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ వన్ ఫైవ్ వన్ డబల్ జీరో ని , దరఖాస్తు చేసుకోవడానికి %ష్ట్రజాం://షషష.ఖశ్రీయ.స్త్రశీజ.అఅ/×యిఎం%/ వెబ్సైట్ ని రూపొందించి న్యాయ సేవలు కావాలన్నా ఎలాంటి కేసులు వేయడానికి అయినా ఉచితంగా న్యాయవాదిని కావాలన్నా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆ దరఖాస్తులు వారి వివరాలు కేసు కు సంబంధించిన వివరాలను తెలియపరిస్తే సంబంధిత న్యాయ సేవ అధికార సంస్థలకి పంపించి తగిన న్యాయం అందే విధంగా తగిన చర్యలను తీసుకుంటారని అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేసి వారికి ఎటువంటి న్యాయ సలహాలు గానీ సహాయంకి గానీ సంప్రదించవచ్చునని శుక్రవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎమ్ ఆర్ సునీత. ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి జాతీయ న్యాయ సేవ అధికార సంస్థకి సంబంధించినటువంటి డిస్ప్లే బోర్డ్స్ మరియు స్టిక్కర్స్ ని ఇంగ్లీషు తెలుగులో విడుదల చేసి వాటి గురించి పై విధంగా వివరించారు. ఎవరికైనా న్యాయ సహాయము సలహా కావాలన్నా పై విధానాల ద్వారా సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీ రజిని కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ బాల నాగయ్య, ప్యానల్ న్యాయవాది మోహన్ కుమార్ , వెంకటరమణ ఏజీపీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన కలెక్టర్



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని పలు ప్రభుత్వ స్థలాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.పట్టణంలో నూతనంగా నిర్మించబోయే 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం పట్టణ శివారులోని 916, 917 సర్వే నంబర్లలో గల 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆమె పరిశీలించి, ప్రధాన రహదారికి ఆ స్థలం ఎంత దూరం అవుతుందని తహసిల్దారు సతీష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. స్థలం హద్దుల చుట్టూ తిరిగి చూశారు. అనంతరం పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద 316 సర్వే నంబర్ స్థలాన్ని మున్సిపల్ దుకాణ సముదాయ నిర్మాణం కోసం ఆమె పరిశీలించారు. చివరగా మక్తల్ సమీపంలోని గొల పల్లి శివారులో గల 126 సర్వేనెంబర్ లోని 18 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని సంప్రదించి ఆయా ప్రభుత్వ స్థలాలకు రహదారి సౌకర్యం, ప్రధాన రహదారి నుంచి ఆయా స్థలాలకు మధ్య ఎంత దూరం ఉంటుందో తెలుపుతూ పూర్తిస్థాయిలో నివేదికతో కూడిన ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని కలెక్టర్ తహసిల్దారు సతీష్, సర్వేయర్ రాజన్నను ఆదేశించారు.

## ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా దోబ్బలి ఆంజనేయులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడిపాపాన. వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని. శుక్రవారం నాడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా దొబ్బలి ఆంజనేయులుని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ లో ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి సీనియర్లకు ఈరోజు ఎన్నుకోవడం జరిగిందని దానిలో భాగంగానే దేవరకద్ర మండలం కేంద్రానికి చెందినటువంటి. దుబ్బల ఆంజనేయులు ఏకగ్రీవంగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని కావున ఎంఆర్పిఎస్ పార్టీకి నిరంతరం కృషి చేసే విధంగా ఉంటారని వారు తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య గుర్రాల శ్రీనివాసులు. పులిజాల గెలువయ. మాచల. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాజు శ్రీనివాసులు రాకో0డా శీను బాలు గడ్డమీది రాజు తదితరులు పాల్గొన్నారు.

## కళా ఉత్సవంలో జాతీయస్థాయిలో బహుమతి సాధించాలి - డీఈఓ రవీందర్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** శుక్రవారం ఆర్‌విఎం సమావేశం మందిరంలో నిర్వహించిన కళా ఉత్సవం జిల్లాస్థాయి పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఈవో రవీందర్ మాట్లాడుతూ, చదువుతోపాటు విద్యార్థులు కలలు, ఆటపాట అన్నింటిలో పాల్గొనడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొని జాతీయ స్థాయికి వెళ్లాలని అక్కడ మన జిల్లా యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి చక్కటి పేరు బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 269 మంది విద్యార్థులు వివిధ కళలలో తమ ప్రదర్శనలు ఇచ్చారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయికి పంపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం అకాడమిక్ మోనిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ , సీఎంఓ బాలు యాదవ్, ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ మరియు న్యాయ నిర్ణయితలు గుమ్ముడాల చక్రవర్తి, చలపతి, శంకర్ మరియు సీఆర్పీలు శ్రీనివాస్, గీత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధంపై కలెక్టర్ అసంతృప్తి

## - వారం రోజుల్లోగా సరిచేయ్యాలి అంటూ ఆదేశాలు





**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వార్డులు, ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆసుపత్రి తనిఖీ సందర్భంగా పీడియాట్రిక్ వార్డ్ మెట్ల వద్ద పాన్ మరకలు జిల్లా కలెక్టర్ గమనించి ఆసుపత్రి శానిటేషన్ సూపర్ వైజర్లు పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్ప వని హెచ్చరించారు. వారంరోజుల తర్వాత మళ్ళీ ఆసుపత్రిని సందర్శించ నున్నట్లు,పారిశుధ్య పరిస్థితులు మెరుగు పరచి ఆసుపత్రి వార్డులు, ఆవరణ. పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మొదట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డ్ తనిఖీ చేశారు.అక్కడ ర్యాంప్‌ను పరిశీలించి రోగులు కింద పడకుండా తగుచర్యలు తీసుకుని ర్యాంప్ సరిచేయాలని సూచించారు. అనంతరం ఐ.సి.యు.ను సందర్శించారు.అక్కడ వెంటిలేటర్‌లు ఎన్ని ఉన్నాయి ఎన్ని పనిచేస్తున్నాయి ఇంకా ఏమైనా అవసరం ఉంటే ప్రతి పాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఆసుపత్రి లో హరే రామ హరే కృష్ణ ద్వారా అందిస్తున్న 5 రూ.లకు భోజనం వద్ద భోజనం చేసిన తర్వాత తిన్న ప్లేట్‌లు పాలిథిన్‌కవర్‌లో ఉంచడం పరిశీలించారు. మున్సిపాలిటీ నుండి ప్రతి రోజు చెత్త తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ఆసుపత్రి ఆవరణలో చెత్త తొలగింపు పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షించాలని సూచించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను తనిఖీ చేశారు. డయాగ్నోస్టిక్ సెంటర్‌లో తరచూ వ్యాధి నిర్దారణ పరీక్షలు నిర్వహించే సీమెన్ యంత్రం తరచూ పని చేయక రక్త ఇతర పరీక్షలకు అంతరాయం కలగడానికి కారణాలు ఏమిటి టెక్నీషియన్ లు సమాచారం అందించి ఎప్పటి కప్పుడు రిపేరు లు ఉంటే సరి చేయాలని ఆదేశించారు. పి.హెచ్.సి.లు, అర్బన్ హెల్త్ సెంటర్‌ల నుండి వచ్చే శాంపిల్స్ పరీక్షలు నిర్వహించి రిపోర్ట్‌లు వెంటనే పంపాలని,రోగులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి లో ఫ్యామిలీ ప్లానింగ్ వార్డ్,ను సందర్శించారు. రోగులతో మాట్లాడారు. పీడియాట్రిక్ వార్డ్ తనిఖీ చేశారు. పీడి యాట్రిక్ వార్డ్ వద్దలో పారిశుధ్యం నిర్వహణ సరిగ్గా లేదని, మరో సారి ఇలాంటి పరిస్థితి రిపీట్ అయితే శాని టేషన్ సిబ్బంది పై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆసుపత్రి లో స్ట్రేచర్ లు,వీల్ చైర్ లు ఇతరత్రా కావలసిన అవసరం ఉంటే ప్రతి పాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఆసుపత్రి సూరింటెండెంట్ డా.సంపత్ కుమార్ సింగ్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పద్మ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డా. భాస్కర్ నాయక్,సి.హెచ్.ఓ రాము నాయక్ తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శుక్రవారం అచ్చంపేట నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 241 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు మరియు 100 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కోసం ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించి లబ్ధిదారులకు వీలైనంత త్వరలోనే అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లు , నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :**మిడ్జిల్ మండల కేంద్రం మిడ్జిల్ కొత్తచెరువు లో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలు వదలడం జరిగింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గౌస్, వెంకటయ్య, డిష్ బాల్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, ఏఎస్ జహంగీర్, కోట్ల పర్వతాలు, జహీర్, ఆదామ్, ఉస్మాన్, భాస్కర్, ఏదుల లాలు, పంజాం కృష్ణ, అంతారం శ్రీను, జక్కుల అంజయ్య, గుల్ల రామయ్య, ముదిరాజ్ సంఘం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456